వాస్తవం
డెయిలీ. కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
మంగళవారం 01.09.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)

## సెమీ కండక్టర్ తయారీలో పెట్టుబడులు ప్రోత్సహించండి



- ‘తెలంగాణ -జర్మనీ’ లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుక్కు సహకరించండి
- జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

7లో..

# ఫుట్‌బాల్‌కు మెస్సీ వీడ్కోలు

ప్రపంచంలోని ఫుట్‌బాల్ అభిమానులకు షాకింగ్ న్యూస్. అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ వీడ్కోలు పలికాడు. తన ఆటతో కోట్లాదిమందిని మంత్ర ముగ్ధుల ను చేసిన ఈ దిగ్గజం సోమ వారం అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు అల్విదా చెప్పే శాడు.



అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ వీడ్కోలు పలికాడు. దాదాపు రెండు దశాబ్దాలుగా సాకర్‌లో అద్భుతాలు చేసిన ఈ లెజెండరీ ఆటగాడు.. సోమవారం అల్విదా చెప్పేశాడు. ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్లో ఓటమి తర్వాత రిటైర్మెంట్‌పై ఆలోచించిన మెస్సీ.. తండ్రి జార్జ్ మెస్సీ కోసం తన నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నాడట. ఈ విష యాన్ని వీడ్కోలు అనంతరం స్వయంగా వెల్లడించాడీ వెటరన్.ప్రపంచంలోని ఫుట్‌బాల్ అభిమానులను షాక్‌కు గురి చేస్తూ రిటైర్మెంట్ ప్రకటించాడు లియోనల్ మెస్సీ. ఇన్‌స్టాగ్రా మ్‌లో మూడు పేజీల లేఖలు పోస్ట్ చేసి.. తాను అర్జెంటీనా ఫుట్‌బాల్ నుంచి వైదొలు గుతున్నట్టు వెల్లడించాడీ దిగ్గజం. నిజానికి జులై 19న ఫిఫా ఫైనల్లో స్పెయిన్ చేతిలో ఓటమి అనంతరం తాను వీడ్కోలు లేఖ రాసి పెట్టుకున్నానని, అయితే.. తండ్రి ఆరోగ్యం బాగో లేనందున నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నానని చెప్పాడు మెస్సీ. ‘రిటైర్మెంట్ లేఖను జూలై 21వ తేదీన..ఫైనల్ తర్వాత రెండు రోజులకు రాశాను. మానాన్న హఠాన్మ రణంతో నేను రిటైర్మెంట్‌కు పలకడానికి సమయం వచ్చినందనుకున్నా’ అని మెస్సీ తెలిపాడు. గత కొన్ని ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడిన జార్జ్ మెస్సీ ఆగస్టు 8వ తేదీన మరణించాడు. తండ్రి మరణానంతరం ఇంటర్ మియామి తరఫున బరిలోకి దిగిన మెస్సీ.. ఒకే మ్యాచ్‌లో నాలుగు గోల్స్‌తో మెరిశాడు. అయితే.. అర్జెంటీనా ఫుట్‌బాల్‌కు రిటైర్మెంట్ పలకాల్సిన టైమ్ వచ్చిందనుకున్న అతడు.. తాను రాసుకున్న లేఖలను సోమవారం ఇన్‌స్టాలో పంచుకున్నాడు.

7లో..

## నేడు ఢిల్లీకి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ మావలం కర్ హాల్లో బుధవారం సాయం త్రం జరిగే వైఎస్ఆర్ అవార్డు ప్రదాన కార్యక్ర మానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక విశిష్ట అతిథిగా హాజరు కాను న్నారు. మాజీ ఎంపీ కేవీపీ రాంచం దర్‌రావు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్ర మానికి ప్రత్యేక అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, విశిష్ట అతిథిగా జైరాం రమేష్, గౌరవ అతిథులుగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రి శ్రీధర్‌బాబు హాజరుకానున్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొనేందుకు మంగళ వారం రేవంత్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

## అధికారిక ఫ్లెక్సీలో కొండా సురేఖ ఫొటో ఔట్



7లో..

రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో అభివృద్ధి పనులకు సంబంధించి నిర్వహించిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అధికారులు మంత్రి కొండా సురేఖ ఫొటోను పెట్టలేదు.

# కేసీఆర్.. రాజీనామా చెయ్

**ప్రధాన ప్రతిపక్ష నేతగా నువ్వెందుకు?**

**కుటుంబమంతా కలిసి లక్ష కోట్లు దోచుకున్నరు**





- వెయ్యి రోజుల్లో గంటైనా పేదలకు కేటాయించావా?
- దినాలకు వెళ్తవు.. మనవడికి దెబ్బ తగిలితే పోతవు
- మూడేళ్లు కనబడని విపక్ష నేతను ఏం చేయాలి?
- అంబర్‌పేట సభలో సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు
- కేసీఆర్ రాజీనామాకై రాష్ట్రమంతా నిరసనలకు పిలుపు

దేశంలో ఎక్కడైనా ప్రభుత్వం వైఫల్యం చూస్తాం కానీ తెలంగాణలో ప్రతిపక్షం తన పాత్ర పోషించడంలో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తన బాధ్యతల్లో పూర్తిగా ఫెయిల్ అయ్యార న్నారు. ఆయన ఎమ్మెల్యేగా వెయ్యి రోజుల్లో కోటీ పాతిక లక్షల రూపాయల జీతం తీసుకున్నారని, ఆయన భద్రత, ఇతర అవసరాలకు ప్రభుత్వం వెయ్యి రోజుల్లో రూ.21 కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు. ఆయన ప్రజల సొమ్ము పందికొక్కులా మెక్కి ఒక్క రోజైనా వారి కోసం బయటకు రాలేదన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా విఫలమైన కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.

వివరాలు...8లో..

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**ఆరు గ్యారంటీలు..420 హామీల సంగతేంటి?**

**సెప్టెంబరు 2 నుంచి 8 వరకు బీఆర్ఎస్ నిరసనలు**

**వాస్తవం : వర్ధన్నపేట**

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాలతో సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తవుతున్నా హామీల అమలు పూర్తిస్థాయిలో జరగలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది రోజుల పాటు నిరసనలకు



పిలుపునిచ్చారని తెలిపారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 2 నుంచి 8వ తేదీ వరకు వర్ధన్నపేటలో వివిధ వినూత్న నిరసన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ సర్పంచ్ గుజ సంపత్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గుజ వీరన్న, సిల్వర్ కుమార్‌స్వామి, బానోత్ నవీన్, సింగార బోయిన రాజశేఖర్, తుమ్మల శ్రీధర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య తిరుపతి, మాజీ కౌన్సిలర్ పూజారి రఘు, ఎండీ రహీం, మార్తా సారంగపాణి, కొండేటి సంపత్, యాకయ్య, భూక్య రామన్న, సురేందర్ పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం

# రాష్ట్ర 9వ మహాసభలను విజయవంతం చేయాలి

**పోస్టర్స్ ఆవిష్కరణ**

**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 8, 9 న జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐ కేఎంఎస్ స్టేట్ కమిటీ, జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు రమేష్ మాసాని ఆధ్వర్యంలో కోటపల్లి మండల రైతులు నాయకులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం కడాల మల్లయ్య, మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర కష్టాలతో ఎదుర్కొంటోందని అన్నారు. రైతుల కు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్, పెట్రోల్, విద్యుత్ తదితర సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదన్నారు. కౌలు రైతులకు పోడు భూమి రైతులు. గుర్తింపు లేకపోవడం, రుణభారం పెరగడం, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతుండడం ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. వ్యవసాయ కూలీల పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా మారిందని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం, కనీస వేతనాలు



కూలీలకు అమలు కాకపోవడం వల్ల వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయాలని, వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలని, కనీస వేతనాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాలలో జరగనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె. ఎం. ఎస్.) రాష్ట్ర 9వ మహాసభలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి, రైతు ఉద్యమాలను మరింత బలోపేతం చేసే కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఏ ఐ కేఎంఎస్ జిల్లా నాయకులు స్టేట్ కమిటీ నాయకులు లాల్ కుమార్, ఐ ఎఫ్ టి యు డివిజన్ నాయకులు రమేష్ మాసాని, జినుక పోశం, కురిసింగ సమ్మయ్య, సుంకర్ కిష్టయ్య, కావేరి సంతోష్ , గట్టు రాజు భాయ్ , చినుక అఖిల, ఆసన్నపల్లి బానేష్ , పెద్ద పోల్ రమేష్ , రేణిగుంట సమ్మయ్య, కోసం సంతోష్ , ఆసన్ పెల్లి అంజి, పెద్దాపొల్ మద్ది కాల సంపత్, గట్టు రాజమల్ల గౌడ్, ఆసన్నపల్లి బానే, జినుక రజిత, సాయిరాం పాల్గొన్నారు.

# మాదిగల శ్మశానవాటికలో తుమ్మ చెట్ల తొలగింపు

**సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ ప్రత్యేక చొరవ**

**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలం ఆదివారంపేట గ్రామ శివారులోని ఎస్సీ వర్గాలకు సంబంధించిన స్మశానవాటికలో ఏళ్లుగా పేరుకుపోయిన తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించారు. శ్మశానవాటికలో చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో ఎస్సీ వర్గాలకు చెందిన ఎవరైనా మృతి చెందినప్పుడు అంత్యక్రియల కోసం స్థలం తవ్వేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. గత కొన్నేళ్లుగా శ్మశానవాటికలో నెలకొన్న సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడంతో మొత్తం ప్రాంతం తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఆదివారంపేట గ్రామ యువ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ ప్రత్యేక చొరవ తీసుకుని స్మశానవాటికను జెసిబితో శుభ్రం చేయించారు. ఇందులో భాగంగా అక్కడ పెరిగిన తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించారు. శ్మశానవాటికను శుభ్రం చేయించడంపై గ్రామ ఎస్సీ వర్గాల ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల



అవసరాలను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, వార్డు మెంబర్ గోడిశేల శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది కన్నూరి రవితేజ, ఓదెలు, కన్నూరి దుర్గయ్య, ఇల్లందుల ప్రశాంత్, కన్నూరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్, పోచారం సర్కిళ్ల సమస్యలపై జోనల్ కమిషనర్‌తో భేటీ



**వాస్తవం : మేడిపల్లి :** బోడుప్పల్, పోచారం సర్కిళ్ల పరిధిలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాతో సమావేశమై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు. రాధిక గుప్తా మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పోచారం డివి జన్ అధ్యక్షుడు కర్రె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి 26 ఫిర్యా దులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చే రువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జ రుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారుల తో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

## నెట్ వర్క్ సేవల కొరకు

# ప్రజావాణిలో ఫిర్యాదు



**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని గ్రామపంచాయతీలైన గట్రాపల్లి, సొన్నాపూర్ తదితర ప్రాంతాలలో నెట్వర్క్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. ఇటీవల కాలంలో ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకోవాలన్న , వృద్ధాప్య పెన్షన్ లాంటి ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలన్న, రేషన్ పొందాలన్నా, మనీ ట్రాన్సాక్షన్ కోసం ఫోన్ పే గూగుల్ పే వాడాలన్న తప్పనిసరిగా నెట్వర్క్ సేవలు ఉండాల్సిందే, కానీ ఆదివాసి గ్రామపంచాయతీలైన గట్రావుపల్లి సొన్నపూర్ వంటి గ్రామపంచాయతీలలో నెట్వర్క్ సేవలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెంద్రం ప్రభాకర్ మాట్లాడుతూ..ఒక వైపు ప్రపంచం ఐటీ రంగంలో దూసుకుపోతున్నప్పటికీ కాసిపేట మండలం లోని గట్రావుపల్లి, సొన్నాపూర్ పంచాయతీలలోని ప్రజలు మాత్రం మొబైల్‌లో సరియైన సిగ్నల్ లేక సిగ్నల్స్ కోసం కొండ చర్యలు మరియు ఎత్తైన ప్రాంతాలకి వెళ్లవలసి వస్తుందని, మొబైల్ రీఛార్జ్‌లు వం దలలో పెంచినప్పటికీ తమ గ్రామపంచాయతీలలో నెట్వర్క్ మాత్రం శూన్యం అని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మారుమూల ఆదివాసులకు నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి తేవాలని కోరుతూ.. ఈరోజు జరిగినటువంటి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తుడుశీదెబ్బ జిల్లా అధ్యక్షులు పెందూర్ హన్మంతు, తుడుందెబ్బ మండల అధ్యక్షులు మంగ శ్రీకాంత్, నాయకులు కుర్సింగ అచ్చుతరావ్, సిడం సీతారాం, కుడ్మెత శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ గణేష్ ఆదేశం**



**వాస్తవం : వరంగల్‌జిల్లా ప్రతినిధి**

జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్ పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 136 దరఖాస్తులు అందాయి. అందులో రెవెన్యూ శాఖకు 42, జీడబ్ల్యూఎంసీకి 26, హౌసింగ్ శాఖకు 21, డీఆర్డీఏకు16, ఇతర శాఖలకు సంబంధించిన 31 దరఖాస్తులు వచ్చాయి . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గణేష్ మాట్లాడుతూ, ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ, డీఆర్డీఏ పరిధిలోని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని, వాటిని త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. రాజారెడ్డి, డీఆర్డీవో నాగ పద్మజ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

# మక్తా మహబూబ్‌పేట్‌లో టీఆర్ఎస్ పార్టీ జెండావిష్కరణ




**వాస్తవం : శేరిలింగంపల్లి :**

శేరిలింగపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన తెలంగాణ రక్షణ సేన జెండా పండుగలో భాగంగా తెలంగాణ రక్షణ సేన టి ఆర్ ఎస్ జెండా శేరిలింగంపల్లి లో 241- మక్తా మహబూబపేట్ డివిజన్ లో 3 వ తెలంగాణ రక్షణ సేన జెండా దిమ్మని వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మించారు. ఆదివారం రోజు తెలంగాణ రక్షణ సేన శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ముఖ్య అతిథి గా పాల్గొని మక్తా మహబూబపేట్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలి నిర్వ హించి మక్తా మహబూబపేట్ చౌరస్తా లో బహిరంగ సభ నిర్వహించి తెలంగాణ రక్షణ సేన జెండాని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సభలో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి రాగానే టి ఆర్ ఎస్ పార్టీ అమలు చేసే పాంచ జన్యం గురించి మరియు సామజిక న్యాయ తెలంగాణ గురించి వాసిలి ప్రజలకు తెలిపారు. రాబోయే 2028 అసెంబ్లీ ఎలక్షన్స్ లో టి ఆర్ ఎస్ విజయం పక్కా అని కవితక్క తెలంగాణ కి మొట్టమొదటి మహిళా సీఎం కావడం పక్కా అని వాసిలి తెలియచేసారు. ఈ భారీ ర్యాలీలో మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో టి ఆర్ ఎస్ మక్తా మహబూబపేట్ డివిజన్ అధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్, లావణ్య, ఎస్. సురేష్ ముదిరాజ్ షేక్ అస్లాం, సందీప్, కుమార్‌కి విష్ణు చారీ , మురుగేసాన్, ప్రభు, ప్రభు ముదిరాజ్, లక్ష్మి, మాదవి, ప్రవీ ణ్, రఘు, మనోజ్, షేక్ వలి మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జెండా కార్యక్రమం విజయవంతం చేసినందుకు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# బెజ్జంకిలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

### సీపీఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్

**వాస్తవం : బెజ్జంకి : ఆగస్టు 31**



బెజ్జంకి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తిప్పార శ్రీనివాస్ సోమవారం తహసిల్దార్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. బెజ్జంకి, తోటపల్లి పిహెచ్‌సి లలో సిబ్బందిని నియమించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ బెజ్జంకి మండలంలో బెజ్జంకి ,తోటపల్లి రెండు పీహెచ్ సెంటర్లు ఉన్నాయి, రెండు సెంటర్లలో సరైన సిబ్బంది లేక రోగులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. బెజ్జంకి పిఎస్సిలో సూపర్వైజర్, ముగ్గురు స్టాఫ్ నర్సులు, నలుగురు ఏఎన్ఎంలు ఖాళీలు ఉన్నాయి అట్లాగే ఆయుష్ కు సంబంధించిన ఇద్దరు అధికారులను కూడా సిద్దిపేటకు డిప్టేషన్ చేశారు తోటపల్లి సెంటర్లో ఒక ఫార్మాసిస్టు స్టాఫ్ నర్స్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని నియమించాలని సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారికి కూడా ఇంతకుముందే వినతి పత్రం అందజేశామన్నారు. ఇప్పటికైనా మెరుగైన వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని సీపీఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయికృష్ణ, సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం, బోనగిరి పర్శరాములు,కుంట సత్తయ్య, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలి

### ప్రజావాణిలో సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం

**వాస్తవం : బెజ్జంకి :ఆగస్టు 31**

బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ బెజ్జంకి మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజా సౌలభ్యం పేరుతో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా బెజ్జంకి మండలాన్ని సిద్దిపేట జిల్లాలో బలవంతంగా చేర్చారని అన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సిద్దిపేటలో ఉండగా, ఆర్డీవో కార్యాలయం హుస్నాబాద్‌లో ఉండటంతో బెజ్జంకి మండల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు అధిక రవాణా ఖర్చులు భరించాల్సి వస్తోందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలుపుతామని గుండ్లపల్లి సభ వేదికగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ప్రజల రవాణా, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాల పునర్విభజన ప్రక్రియను వేగవంతం చేసి బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)గా డిమాండ్ చేస్తున్నామని బోనగిరి రూపేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా నాయకులు బోనగిరి శ్రావణ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్, ప్రశాంత్, అంజి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ప్రజావాణిలో ప్రజలు సమర్పించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిం చారు.అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 162 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదే శించారు.సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని బోయి నపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 7, ఇల్లంతకుంట మండలం 8, గంభీరావుపేట మం డలం 10, కోనరావుపేట మండలం 8, ముస్తాబాద్ మండలం 20, తంగళ్లపల్లి మం డలం 12, వీర్నపల్లి మండలం7, వేములవాడ అర్బన్ మండలం 6, వేములవాడ రూర ల్ మండలం 4, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 8 చొప్పున వచ్చాయని, చందుర్తి, రుద్రంగి మండలాల నుండి దరఖాస్తు రాలేదని ప్రకటించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు పాల్గొన్నారు.

# తక్కువ వోల్టేజీకి చెక్

### తుపాకులపల్లికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్



**వాస్తవం : మనోహరాబాద్:**


మండలంలోని పరికిబండ మధిర గ్రామం తుపాకులపల్లిలో కొంతకాలంగా నెలకొన్న తక్కువ వోల్టేజీ,విద్యుత్ అంతరాయాల సమస్యకు పరిష్కారం లభించింది.తరచూ విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతుండటంతో గ్రామస్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ సమస్యను గ్రామ సర్పంచ్ మోతిబాయి లక్ష్మీసింగ్ కళ్ళకల్ విద్యుత్ ఏ రాజ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన విద్యుత్ అధికారులు సమస్య తీవ్రతను పరిశీలించి,తుపాకులపల్లి గ్రామానికి సోమవారం కొత్తగా 15 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.కొత్త ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి రావడంతో వోల్టేజీ సమస్య తగ్గడంతో పాటు విద్యుత్ సరఫరా మెరుగుపడిందని గ్రామస్థులు తెలిపారు.సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సన్న రకాల వరి విత్తనాలకు ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి

### నమోదు చేసుకున్న రైతులకే బోనస్ వర్తింపు

### మండల వ్యవసాయ అధికారి స్రవంతి

**వాస్తవం : మనోహరాబాద్:**



సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ కీలక సూచనలు జారీ చేసింది.ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న సన్న రకాల వరి విత్తనాలను కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో న మోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి సూచించారు.విత్తన డీలర్లు లేదా ఫర్టిలైజర్ షాపుల ద్వారా విత్తనాలు కొనుగోలు చేసి రైతులు అదే డీలర్ షాప్‌లో తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి స్రవంతి స్పష్టం చేశారు.సన్న రకాల విత్తనాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ వర్తిస్తుందని వ్యవసాయ శాఖ పేర్కొంది. అందువల్ల సన్న రకాల వరి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ఆలస్యం చేయకుండా సంబంధిత డీలర్ షాప్‌లో తమ వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు.

# కళ్లకల్‌లో హెచ్‌ఐవీపై అవగాహన

### గ్రామస్తులకు వైద్య పరీక్షలు

**వాస్తవం : మనోహరాబాద్:**



మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్లకల్ గ్రామంలో సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముది రాజ్‌ల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత హెచ్‌ఐవీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు హెచ్ ఐవీపై అవగాహన కల్పించడంతో పాటు, వారికి అవసరమైన వైద్య పరీ క్షలు నిర్వహిం చారు.ప్రజలు తమ ఆరోగ్యంపై అవగా హన పెంచుకుని ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. హెచ్‌ఐవీ విషయంలో అపోహలకు తావివ్వకుండా ముందస్తు పరీక్షలు, జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాలకవర్గ సభ్యులు ఇర్ఫాన్, కాజా మొయినుద్దీన్, శ్రీనివాస్ గౌడ్,గుజ్జుల స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఏఎన్ఎంలు స్వర్ణ లత,తదితర ఆరోగ్య సిబ్బం ది పాల్గొని గ్రామస్తులకు అవసరమైన సూచనలు అందించారు.

# సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవలందించడం అభినందనీయం

### ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్ఐ రవీందర్ నాయుడుకి ఘన సన్మానం



**వాస్తవం : సిరిసిల్ల**

43 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్ఐ రవీందర్ నాయుడుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ...పోలీస్ శాఖలో ఎస్ఐ రవీంద్ర నాయుడు 43 సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సుదీర్ఘ కాలంపాటు సేవలందించారని కొనియాడారు.తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని, పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లాలో కోర్ట్ కేసులలో నిందుతులకు శిక్షలు పడటంలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐ అందరిని సమనవ్వయ పరుస్తూ కీలకంగా పని చేసారని ఈసందర్భంగా ఎస్పీ గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ జి వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రవీందర్ నాయుడు, శ్రావణ్ యాదవ్ పాల్గొన్నారు.

### రైతులు విత్తన నమోదు

# ఆన్లైన్ చేయించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి శ్రీహరి

**వాస్తవం : ఆందోల్**



విత్తన నమోదుఆన్లైన్లో చేసుకోవాలని అందోల్ మండల వ్యవసాయ అధికారి శ్రీహరి రైతులకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆందోల్ మండల రైతులకు పంటలపై ముఖ్య సూచనలు చేశారు. వానాకాలంలో రైతులు వరి పంట రకాలను వేయడానికి ప్రభుత్వం 7 రకాల సన్న రకాలు ప్రోత్సహించినట్లు తెలిపారు. బిపిటి 5204 (సాంబ మసూరి), పిఎన్ఆర్15 048 (తెలంగాణ సోనా ), 2 1638, 22 7715, డబ్ల్యూజిఎల్ 44 (సిద్ధి), హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ వంటి రకాలను ప్రతి రైతు ఏ డీలర్ వద్ద కొనుగోలు చేసుకున్నారు. పట్టాదారు పాస్ పుస్త కం, ఫోన్ నెంబర్, ఆయా డీలర్ ఇచ్చిన రసీదు, విత్తన కొనుగోలు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ఏవో శ్రీహరి తెలిపారు. ఒకవేళ ఏ రైతులైతే పైన పేర్కొన్న 7 రకాలు తమ సొంత విత్తనాలు లేదా వివిధ ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన సంస్థలో కొను గోలు చేసిన ఎడల మీ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారినీ కలిసి స్వయ ధ్రువీకరణ పత్రం సమర్పించి విత్తన నమోదును ఆన్లై న్లో చేయించుకోవాలన్నారు. సెప్టెంబర్ 10 లోపు ప్రతి రైతు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నేతలు



**వాస్తవం : బెజ్జంకి : ఆగస్టు 31**

మండలంలోని తోటపల్లి గ్రామనికి చెందిన ఏనుగుల ఐలయ్య ఇటీవల గుండె పోటుతో మరణించాడు. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నేతలు తన్నీరు శరత్ రావు, బోయినపల్లి నర్సింగారావులు మృతుడి కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను మనోధైర్యం కల్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ ఎంపిటిసి నల్లగొండ నర్సయ్య, వార్డు సభ్యులు మడ్డి సందీప్,ఉల్లి నరేష్ ,అమ్మిగల్ల సురేష్, కొన్నె అనిల్ పాల్గొన్నారు.

# భూ నిర్వాసులకు పరిహారం అందించాలి



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలోని కట్టక్రింది స్థలం గెజిట్ నంబర్ జి/29/2017లోని ఎకరాల 20 గుంటల స్థలం భూ సేకరణ కింద 2017లో చేపట్టినప్పటికీ ఇప్పటికీ ఆ స్థలంలో ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడం,ఆ స్థలం యజమానులకు 9 సంవత్సరాల కాలం గడిచిన ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడం పై సోమవారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ విటిడిఏ వైస్ చైర్మన్‌కి ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, బీజేపీ నాయకులు మాల్లారం తిరుపతి, కోరేపు వెంకటేష్, ఖమ్మం పృథ్వీరాజ్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రహదారిపై నిలిచిన మురుగునీరు

## పట్టించుకోరా?

**వాస్తవం : మాడుగుల**

మండల పరిధిలోని ఇర్విన్ గ్రామంలోని ప్రధాన రహదారిపై మురుగునీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇర్విన్ గ్రామం నుండి చారకొండవెళ్లే గ్రామ మధ్యలో నివాసలు ఉండే చోటు రోడ్డుపై నీరు నిలవడంతో వాహనదారులు,పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.అంతేకాకుండా చెత్తాచెదారం పేరుకుపోవడంతో పరిసరాల్లో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని, మురుగునీరు సక్రమంగా వెళ్లేందుకు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసిన కొంచెం దూరంలో ఉన్న డ్రైనేజ్ పైప్ లైన్ లో కలపకుండా నడి రోడ్డుపై మురికి నీరు పైప్ లైన్ వదిలేసారని స్థానికులు వాపోతున్నారు.రహదారిపై నీరు నిలిచిపోవడంతో దోమలు వృద్ధి చెంది పరిసర ప్రాంతం కాలుష్యానికి రోగాలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై నిలిచిన మురుగునీటిని తొలగించడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.




# పేదల కంటి వెలుగుకు ఎర్రబెల్లి ట్రస్ట్ భరోసా

## వరంగల్ తూర్పులో 1500 మందికి ఉచిత కంటి వైద్య శిబిరం

**వాస్తవం : వరంగల్ జిల్లా ప్రతినిధి**



వరంగల్ తూర్పులో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం పేద ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించడమే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం, ఇసుక అడ్డ పోర్ట్ రోడ్ లోని రాజశ్రీ గార్డెన్స్ లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ఆధ్వర్యంలో ప్రముఖ శంకర్ కంటి హాస్పిటల్ సహకారంతో సోమవారం నిర్వహించిన మహా ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది.ఈ శిబిరంలో సుమారు 1500 మంది పేద, మధ్యతరగతి ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అందులో అవసరమైన 1000 మందికి పైగా ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయగా, కంటి రెటీనా సమస్యలు, ఇతర శస్త్రచికిత్సలు అవసరమైన 100 మందిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ.. ఇది తమ ట్రస్ట్ నిర్వహిస్తున్న 2వ విడత శిబిరమని, మొదటి విడత కాశిబుగ్గలో నిర్వహించగా 200 మంది లబ్ధి పొందారని గుర్తు చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతోనే ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడే పేదలకు ఉచిత పరీక్షలు, అద్దాలు, చికిత్స అందించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా, ఆరోగ్యమే మహాభాగ్యంగా, భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ శిబిరానికి సహకరించిన శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బందికి, క్రీడో లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ ఆలూరు వంశీకృష్ణకి, ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తక్కెళ్లపల్లి రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతి నిధి ఎడ్ల అశోక్ రెడ్డి, వన్నాల వెంకట రమణ, పరకాల కంటెస్టెడ్ అభ్యర్థి డా. కాళీ ప్రసాద్, నర్సంపేట కంటెస్టెంట్ పుల్లారావు, కార్పొరేటర్లు దాస్యం అభినవ్ భాస్కర్, గుజ్జుల వసంత మహేందర్ తదితర బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎక్స్‌టర్నల్ వాల్యుయేషన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

## టి పి టిఎఫ్ జిల్లా శాఖ డిమాండ్

**వాస్తవం : సిరిసిల్ల**

పాఠశాల విద్యలో సమేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలకు బాహ్య మూల్యాంకనం ప్రవేశపెడుతూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ జారీ చేసిన ఏకపక్ష ఉత్తర్వులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు మందాడి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఎడ్ల కృష్ణ చైతన్య తెలిపారు. విద్యాహక్కు చట్టం లక్ష్యమైన భయం లేని నిరంతర సమగ్ర మూల్యాంకనం స్థానంలో ఎక్స్‌టర్నల్ విధానం తేవడం వల్ల విద్యార్థుల్లో మళ్లీ పాతకాలపు బోర్డు పరీక్షల భయం, మానసిక ఒత్తిడి పెరుగుతాయన్నారు. నిత్యం తరగతి గదిలో బోధించే ఉపాధ్యాయుడికే విద్యార్థి బలాలు, బలహీనతలపై స్పష్టత ఉంటుంది. స్వంత టీచర్లను కాదని బయటివారితో మూల్యాంకనం చేయించడం ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని శంకించడమేనని వివరించారు. 1 నుంచి 8వ తరగతి వరకు 'నో-డిటెన్షన్' అమల్లో ఉండగా, దాదాపు రూ.10 కోట్ల అదనపు వ్యయంతో, విలువైన బోధనా సమయాన్ని వృథా చేస్తూ ఈ విధానాన్ని రుద్దడం నిరర్థకమని, ప్రజాధనం వృథా అని అన్నారు. ప్రభుత్వ ఆమోదం, నిపుణుల కమిటీ సిఫారసులు లేకుండా ఒక శాఖాధిపతి (డైరెక్టర్) రాష్ట్ర స్థాయి విద్యా విధానాన్ని మార్చేలా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం అధికార పరిధి దాటడమే అని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ఈ నిర్ణయాన్ని విద్యాశాఖ వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సి సి ఇ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని అన్నారు. మార్పులు అవసరమైతే విద్యా నిపుణులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని సూచించారు.





# ఏఐటియుసి రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**వాస్తవం : వేములవాడ**




వేములవాడ పట్టణ శివారులోని చీర్లవంచ ఆర్ ఆర్ కాలనీలో ఏఐటియుసి రాష్ట్ర 4 వ మహాసభల వాల్ పోస్టర్ ఏఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ సెప్టెంబర్ 6,7,8 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే ఏఐటియుసి రాష్ట్ర మహాసభలను కార్మిక, ఉద్యోగ, రైతు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో 1920 నుండి ఏఐటియుసికార్మిక హక్కుల కోసం బ్రిటిష్ వారితో సైతం కొట్లాడి హక్కులు సాధించుకోవడం జరిగిందని, కనీస వేతనాల హక్కు, సమ్మె హక్కు, పని భద్రత హక్కు, వేతన చెల్లింపు హక్కు లాంటివి ఎన్నో ఏఐటియుసి సాధించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పండుగ చంద్రయ్య, లక్ష్మినారాయణ, పరమేశ్వర్, గున్నయ్య, రాజనర్సు,రమేష్, రవీం దర్, దేవయ్య,రాజయ్య, ఎల్లయ్య, వెంకటేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వింత పూజలు.. స్థానికుల్లో భయాందోళన

## సంఘం వాగు వద్ద రాత్రివేళ అనుమానాస్పద పూజా సామగ్రి

**వాస్తవం : వర్ధన్నపేట**



వర్ధన్నపేట- కొత్తపల్లి ప్రధాన రహదారిలోని సంఘం వాగు వద్ద ఆదివారం రాత్రి సు మారు 10.30 గంటల సమయంలో అనుమానాస్పద ఘటన చోటుచేసుకుంది. రహ దారి పక్కన కొందరు వ్యక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు స్థానికులు గుర్తించినట్లు సమాచారం.రాత్రివేళ నిర్మానుష్యంగా ఉండే ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు పూజా సామగ్రిని ఏర్పాటు చేసి కార్యక్రమం నిర్వహించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. అక్కడ కనిపించిన పూజా సామగ్రిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అది ఎలాంటి పూజా కార్యక్రమమో, ఎవరు నిర్వహించారో స్పష్టత రావాల్సి ఉంది.ఈ ఘటనపై అధికారులు స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించి, వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. పోలీసులు విచారణ చేపడితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# అండర్--14, అండర్-17 క్రీడా ఎంపికలు

**వాస్తవం : మద్దూరు**



మద్దూరు, దూల్మిట్ట మండలాల విద్యా వనరుల కేంద్రాల ఆధ్వర్యంలో ఎస్జీఎఫ్ క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఈఓలు వరదరాజులు, కరుణాకర్‌రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసేందుకు ఈ ఎంపికలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు.సెప్టెంబర్ 2న బాలికలకు, 3న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో అండర్--14, అండర్--17 ఎంపికలు నిర్వహించను న్నట్లు తెలిపారు. అండర్--14కు 2013 జనవరి 1 తర్వాత, అండర్--17కు 20 10 జనవరి 1 తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.కబడ్డీ అండర్--17లో బాలబాలికలకు 55 కిలోలు, అండర్--14 బాలురకు 51 కిలోలు, బాలిక లకు 48 కిలోల బరువు పరిమితి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ధ్రువీకరణతో ఎంపికలకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఎస్జీఎఫ్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీని సంప్రదించాలని అధికారులు కోరారు.

# రెవెన్యూ, ఇరిగేషన్ సమస్యలపై ప్రజావాణికి వినతులు



**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 3 దరఖాస్తులు అందినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ్మోహన్ తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందిన మూడు దరఖాస్తుల్లో రెండు దరఖాస్తులు రెవెన్యూ శాఖకు, ఒక దరఖాస్తు ఇరిగేషన్ శాఖకు సంబంధించినవిగా అధికారులు తెలిపారు.సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## 22ఏ జీవో రద్దయ్యే వరకు

# పోరాటం ఆగదు

**సిద్దిపేటలో బీజేపీ మహాధర్నా**

**రాంచందర్ రావుకు ఘన స్వాగతం**



**వాస్తవం : మనోహరాబాద్:**

22ఏ జీవో రద్దు కోసం బీజేపీ మరోసారి పోరుబాట పట్టింది.రైతులు,ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మహాధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావుకు పార్టీ శ్రేణులు,జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్,మనోహరాబాద్ మం డల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్,తూప్రాన్ రూరల్ అధ్యక్షులు పిట్ల పోచయ్య,2వ వార్డు కౌన్సిలర్ చందా అశోక్,శ్రీనివాస్ రెడ్డి,పరుమ్ నరేష్ తదితర నాయకులు రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ 22ఏ జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించే వరకు,ప్రజల ప్రయోజనాలను కాపాడే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## ప్రజల సమస్యలు

# ప్రజావాణిలో పరిష్కారం



**వాస్తవం : మాడుగుల**

మాడుగుల మండల కార్యాలయంలో సోమవారం ఉదయం.10.00 గంటల నుండి 1.00 గంటల వరకు మండల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుండి వినతులు, దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు సంబంధించి మొత్తం 8 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి.ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం మంచి పరిష్కారం ఉంటుందని అధికారులు సూచించారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**వెయ్యి రోజులు దాటినా ప్రజలకు న్యాయం జరగలే**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం**



**వాస్తవం : హుస్నాబాద్ :**

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, 1000 రోజుల పాలన వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి ఎండడగట్టాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సెప్టెంబర్ 2 నుండి వారం రోజులపాటు మున్సిపాలిటీ తో పాటు నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వివిధ మండలాల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే తొందరగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి 1000 రోజులు పూర్తవుతున్నప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, పేదలు, కార్మికులు, కౌలు రైతులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు? హామీ ఏమిటి? అమలు ఎంత? బాకీ ఎంత అనే లెక్కలను ప్రజల ముందు ఉంచాలని, బాకీ కార్డుల ప్రదర్శనను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. హామీలు ఇచ్చి, ఓట్లు అడిగి, అధికారంలోకి వచ్చి అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ప్రతి వార్డుకు, ప్రతి గ్రామానికి బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లి కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని, సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, కాంగ్రెస్ హామీలపై ప్రజలతో చర్చించాలని, ప్రభుత్వ వైఫల్యాలపై వినూత్న నిరసనలు తెలియజేయాలన్నారు. అలాగే సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని, ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రతి హామీకి లెక్క చెప్పాల్సిందేనని, మాట తప్పిన ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరఫున నిలదీయాలన్నారు. హామీల అమలులో జాప్యం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇంటింటికి తీసుకెళ్లాలని, గ్రామ మండల పట్టణ స్థాయి పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన మహిళ విద్యార్థి విభాగాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని



కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ఉద్యమిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపాలిటీతో పాటు ఏడు మండలాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## 22ఏ భూముల విషయంలో

# ఆధారాలతోనే నిర్ణయాలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**22ఏ జాబితాలో చేర్చే ప్రతి భూమికి స్పష్టమైన ఆధారాలు ఉండాలి**

**నిజమైన ప్రైవేట్ భూముల సమస్యలను 48 గంటల్లో పరిష్కరించాలి**

**ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడొద్దు**

**22ఏ భూముల పరిశీలన, తొలగింపునకు జిల్లావ్యాప్తంగా ఒకే ఫార్మాట్ రూపొందించాలి**

**22ఏ జాబితాపై రెవెన్యూ అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి 22ఏ నిషేధిత భూముల జాబితాపై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 22ఏ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదులు, భూముల రికార్డుల పరిశీలన, జాబితాలో చేర్చడం, తొలగింపు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఏదైనా ప్రైవేట్ భూమి పొరపాటున 22ఏ నిషేధిత జాబితాలో నమోదైనట్లు నిర్ధారణ అయితే, సర్వే నంబర్ వారీగా డిలీటెడ్ లిస్ట్ రూపొందించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. 22ఏ జాబితాలో భూములను చేర్చే సమయంలో అనుసరించే విధానాన్నే తొలగింపు ప్రక్రియలోనూ పాటించాలని సూచించారు. తొలగించే ప్రతి సర్వే నంబర్‌కు నిర్దిష్ట కారణాలు, స్పష్టమైన రిమార్క్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 22ఏ సమస్యలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. 22ఏ భూములకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు సమన్వయంతో పనిచేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గంగయ్య, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**కూల్చివేతకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై దాడి**

**ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేస్తే సహించేది లేదన్న తహసీల్దార్**

**వాస్తవం : మేడిపల్లి :**



ప్రభుత్వ భూముల్లో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. మేడిపల్లి మండలం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో సర్వే నంబర్లు 28 నుంచి 39 వరకు ఉన్న ప్రభుత్వ భూముల్లో చేపట్టిన నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా కూల్చివేతలను అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు తెలిసింది. కూల్చివేత చర్యలకు వెళ్లిన రెవెన్యూ అధికారిపై భౌతిక దాడి జరిగినట్లు సమాచారం.

**ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు**

ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని మేడిపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహ్మా రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాలను కాపాడటమే రెవెన్యూ శాఖ బాధ్యత అని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టే వారిపై నిరంతరం నిఘా ఉంచుతామని తెలిపారు. రెవెన్యూ అధికారులపై దాడికి పాల్పడిన ఘటనపై కూడా అధికారులు తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.



# ప్రజావాణిలో నాలుగు అర్జీలు

**సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ**



**వాస్తవం : మనోహరాబాద్:**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి నాలుగు ఫిర్యాదులు,వినతులు వచ్చినట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు.వివిధ సమస్యలపై ప్రజలు తమ అర్జీలను అధికారులకు సమర్పించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని 16 శాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి,సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి,ఆయా శాఖల అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**హాజరైన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**



**వాస్తవం : ఆందోల్**

అందోల్ మండలండాకూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుక లు భక్తిశ్రద్ధ జరిపారు. దీనికి అందోల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు . ఆయన వెంట మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి మాజీ ఎంపీపీలు పి.నారాయణ ముదిరాజ్, అర్జునయ్య, రామ గౌడ్, జె. బాలయ్య డాకూర్ సర్పంచ్ వసంత్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు లింగా గౌడ్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, జగన్ మోహన్ రెడ్డి, ఎ.శంకరయ్య, బీర్ల శంకర్, నాగ రత్నం గౌడ్, ఉసా నాగరాజు, సాయి కుమార్, జేన్న విజయ్ కుమార్, ఖాజా పాషా, యం. డి.గోరే, ఖలీల్, ఇమ్రాన్ ఖాన్, మొగులయ్య , భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర సన్నిధిలో

# భక్తజన సందోహం



**వాస్తవం : వేములవాడ**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో మూడో సోమవారం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనానికి బారులు తీరారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్ కుమార్, ఈఈ శ్రీ రాజేష్‌లు క్షేత్ర స్థాయిలో ఆలయ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.స్వామి దర్శన ఏర్పాట్లు, క్యూ లైన్లు, సాధారణ భక్తులతో పాటు శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం క్యూ లైన్‌లో తోపులాటలు జరగకుండా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సాఫీగా సాగేలా పర్యవేక్షించారు. ఆర్జిత సేవలు, మొక్కులకు శ్రీ భీమేశ్వరాలయంలో అత్యంత విశిష్టమైన కోడె మొక్కుల ప్రాంగణం, అద్దె కోడెల విభాగం, నిత్య అభిషేక మండపాలను పరిశీలించి భక్తులకు వేగంగా సేవలు అందేలా చూశారు.కౌంటర్‌లు, చెక్ పోస్టులు, టికెట్ జారీ కేంద్రాలు, చెక్‌పోస్టుల వద్ద రద్దీ పెరగకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి సేవలందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శివ సాయి, సీనియర్ అసిస్టెంట్ వంశీమోహన్ శర్మ, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఐదేళ్ల నిస్వార్థ సేవకు 'తెలుగు ఐకాన్ అవార్డ్స్' గౌరవం

## 'మేము సైతం మీకోసం ఫౌండేషన్' టీమ్‌కు ప్రతిష్ఠాత్మక సత్కారం

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సీ:**




ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా... నిరుపేదలకు చేయూతగా... సమాజ సేవను బాధ్యతగా భావిస్తూ గత ఐదు సంవత్సరాలుగా నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 'మేము సైతం మీకోసం ఫౌండేషన్' టీమ్‌కు ప్రతిష్ఠాత్మక 'తెలుగు ఐకాన్ అవార్డ్స్--2026' లభించింది. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా, సేవే లక్ష్యంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి సహాయం అందించడం, ఆహార పంపిణీ, రక్తదానం, వైద్య శిబిరాలు, ఉచిత శస్త్రచికిత్సలకు సహాయం, మహిళా భద్రత, డ్రగ్ అవేర్‌నెస్, విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష ఫీజుల సహాయం, ట్రాఫిక్ వాలంటీర్ సేవలు, పర్యావరణ పరిరక్షణబి వంటి అనేక సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ నిర్వహిస్తోంది. జేఎన్టీయూ కాలేజీలో నిర్వహించిన తెలుగు ఐకాన్ అవార్డ్స్--2026 కార్యక్రమంలో ప్రముఖ సినీనటులు బాబూమోహన్, పృథ్వీరాజ్, ప్రభాకర్ తదితర పెద్దల చేతుల మీదుగా మేము సైతం మీకోసం ఫౌండేషన్' టీమ్ సభ్యులను ఘనంగా సన్మానించి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్‌లి తో పాటు టీమ్ సభ్యులు ఇరుగు సత్యం, అభ్యుదయ రాజ్, శైలజ, వీరన్న, తోడేటి రూప, విక్రమ్, ఫైజల్, జీవన్, సాయి దివ్య, హీర్షాద్, మహబూబ్ పాషాలకు తెలుగు ఐకాన్ అవార్డ్స్--2026లి అందజేశారు. ఐదు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాల్లో తమ సమయాన్ని, శ్రమను, వనరులను కేటాయిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న ప్రతి ఒక్క టీమ్ సభ్యుడి నిస్వార్థ సేవకు ఈ అవార్డు దక్కిన గౌరవంగా ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. "ఆపదలో ఉన్న ఒక కుటుంబానికి అండగా నిలవడం... ఆకలితో ఉన్న ఒకరికి అన్నం పెట్టడం... రక్తం అవసరమైన వ్యక్తికి రక్తదానం చేయడం... సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి చేయూతనివ్వడం–ఇవే మా సేవకు అసలైన అవార్డులు. అయితే మా ఐదేళ్ల సేవను గుర్తించి తెలుగు ఐకాన్ అవార్డ్స్ అందించడం మా టీమ్‌కు మరింత బాధ్యతను, స్ఫూర్తిని ఇచ్చింది"బిలి అని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

# ఎడ్యుకేషన్ హబ్‌గా హుస్నాబాద్

## నాణ్యమైన విద్యా ప్రమాణాలతో హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ విద్య

## మంత్రి పొన్నం ప్రభాకర్

## శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ భవనాలకు శంకుస్థాపన

**వాస్తవం : హుస్నాబాద్ :**




హుస్నాబాద్ ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, నాణ్యమైన విద్యా ప్రమాణాలతో ఇంజనీరింగ్ కళాశాల తీర్చిదిద్దడంలో భాగంగా హాస్టల్స్ భవనాలను శంకుస్థాపన చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. ఉమ్మాపూర్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల బాలుర, బాలికల హాస్టల్ నూతన భవనాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఒక్కో హాస్టల్ కు రూ. 7.28 కోట్ల రూపాయల చొప్పున మొత్తం రూ. 14.56 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రి మాట్లాడారు. హుస్నాబాద్ లోని ఉన్నత పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ కి ఏదైనా యూనివర్సిటీ వస్తే బాగుండు అనే మాటలోంచి పుట్టిందే ఈ ఆలోచన అని,



వెంటనే దీనికి శ్రీకారం చుట్టడానికి ప్రతిపాదనలు చేశామని గుర్తు చేశారు. పెద్దపల్లి సభకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీకి ఎల్.ఎల్.బి, ఎల్ ఎల్ ఎం, ఫార్మసీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ అడగగానే సీఎం మంజూరు చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరంలో 240 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఇంజనీరింగ్ కళాశాల నాణ్యమైన విద్య ప్రమాణాలు రాజకీయ జోక్యం లేకుండా నడుస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులు తీసుకొస్తున్నామని, ఇప్పటికే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించడం జరిగిందని, పూర్తిస్థాయి హాస్టల్ భవనాల కోసం శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. ఇందులో లైబ్రరీ పెట్టిస్తామని విద్యార్థులు బాగా చదువుకొని ఏ సమస్య ఉన్న దృష్టికి తీసుకురావాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే గానే కాకుండా విద్యార్థులకు గార్డియన్‌గా ఉంటానన్నారు. త్వరలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు రెండు బస్సులు కూడా రాబోతున్నాయని, హుస్నాబాద్‌కు కబడ్డీ అకాడమీ వస్తుందని, స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తామని, పారిశ్రామిక కారిడార్ తో పాటు అర్బన్ పార్క్, ఎల్లమ్మ చెరువు బ్యూటిఫికేషన్ చేస్తున్నామని చెప్పారు. ఇంజనీరింగ్ విద్యార్థులు మంచిర్యాంకులు తెచ్చుకోవాలని తద్వారా మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తానని హామీ ఇచ్చారు. విద్యా బోధనలో చిన్న లోటు ఉన్నా కూడా వైస్ ఛాన్సులర్ దే బాధ్యత అని అన్నారు. రెండు హాస్టల్స్ భవన నిర్మాణాలు సంవత్సరంలోపు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థి నాయకుడిగా ఇంజనీరింగ్ కళాశాల రావడానికి కృషి చేశానని, ఇక్కడ చదివే ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి ఉద్యోగంతో బయటకు వెళ్లాలన్నారు. ఈ కళాశాలకు రావడానికి పోతారం నుండి నాగారం మీదుగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నామని, హుస్నాబాద్ కు సంబంధించిన విద్యార్థులు ఇక్కడ చదువుకోవాలని, భవిష్యత్తులో మంచి ప్లేస్మెంట్స్ వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, ఇంజనీరింగ్ కళాశాల వీసీ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సీ:**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఎండగట్టాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దుండిగల్ సర్కిల్ గండిమైసమ్మలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలు, రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి కీలక హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలు పరిస్థితి తదితర అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ కార్యాచరణను రూపొందించిందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో దొంగల పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల స్థాయి పాఠశాలల విద్యార్థులకు ఎస్ జి ఎఫ్ మండల స్థాయి పాఠశాల క్రీడలు ఈ నెల 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి వినయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం బాలికల అండర్ 14, అండర్-17 విభాగాల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ నిర్వహించబడునని, గురువారం బాలుర అండర్-14, అండర్-17 విభాగాల్లో కబడ్డీ, ఖో- ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ నిర్వహించబడునని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# చేర్యాల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా సొంటె విక్రం

**వాస్తవం : మద్దూరు**



పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా చేర్యాల మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన కమిటీలను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేర్యాల పిఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా సీనియర్ నాయకులు మా దాసు యాదగిరి మాదిగ అధ్యక్షత వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంద కుమార్ మాదిగ, కో-ఇన్‌చార్జి మల్లిగారి యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడిగా సొంటే విక్రమ్ మాదిగ, అధికార ప్రతినిధిగా ముచ్చల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కుంటి భాను, కోశాధికారిగా ముస్త్యాల రాజేష్ ఎన్నికయ్యారు. ఎంఎస్పి మండల అధ్యక్షుడిగా జంగిటి రవి, అధికార ప్రతినిధిగా కొనాయ్యిపల్లి నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా ముస్త్యాల నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా బంగారి యాదగిరి, కోశాధికారిగా ముస్త్యాల రాజేష్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడు సొంటే విక్రం మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సొంటే విక్రమ్ మాదిగ మాట్లాడుతూ.. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం కోసం సంస్థలు పోరాడుతున్నాయని అన్నారు. చేర్యాల మండలంలో సంస్థలను బలోపేతం చేసి, గ్రామస్థాయి నుంచి కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజల హక్కుల కోసం కృషి చేస్తానన్నారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే జాతీయ సదస్సుకు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లూరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కిరణ్ కుమార్, రాజేష్, లింగాల పెంటయ్య ఎంపిటిసి మాదాసు కిష్టయ్య, శేఖర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దింటి మహేందర్ పెద్దింటి మురళి గూడ హరిబాబు పాల్గొన్నారు.

# ప్రమీల కుటుంబ సభ్యులను పరామర్శించిన మైనంపల్లి హనుమంతరావు




**వాస్తవం : మద్దూరు**

ఆకునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ కరెడ్ల రాంరెడ్డి సతీమణి ప్రమీల ఇటీవల మృతి చెందడంతో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం ఆకునూరు గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రమీల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె కుమారుడు కరెడ్ల రాజేశ్వర్ రెడ్డిని ఓదార్చారు. అనంతరం ప్రమీల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, మాజీ సర్పంచ్ వెలగల రఘువీర్, మత్స్యశాఖ మాజీ చైర్మన్ బోయిని రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆకుల రాజు, మాజీ ఎంపీటీసీలు సుంకరి శ్రీధర్, పల్లె కనకయ్య, పార్టీ నాయకులు కోయినేని నరసయ్య, మల్కాజిగిరి కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, మాజీ కౌన్సిలర్ ఎస్.ఆర్. ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.ఎన్.వి. సతీష్ కుమార్, సత్యనారాయణ, బాబన్న, సుంకు శ్రీనివాస్, రాందాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్‌కు నిరసనగా కాంగ్రెస్ ఆందోళన



**వాస్తవం : గోదావరిఖని**

ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో వెలువడుతున్న అశేష పాఠకాదరణ ఉన్న
వాస్తవం
జనోదయ
తెలుగు దినపత్రికలకు
విలేకర్లు కావలెను.
సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో
9618616110, 8074124190

# సెమీ కండక్టర్ తయారీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

● 'తెలంగాణ -జర్మనీ' లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు సహకరించండి

● జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ :** సెమీ కండక్టర్ తయారీ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా జర్మనీ కంపెనీలను ప్రోత్స హించాలని జర్మన్ ఇండియన్ బిజి నెస్ అలయన్స్(జీఐబీఏ) ప్రతినిధుల ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మం త్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రాన్ని సెమీ కండక్టర్ మ్యాన్యు ఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామ న్నారు. కెల్స్టర్‌బాక్ నగర మేయర్ మాన్‌ఫ్రెడ్ ఓకెల్ నేతృత్వంలో జీఐబీ ఏ ప్రతినిధులు సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్స్, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్ మ్యాన్యు ఫ్యా క్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్, ఆటోమేషన్ తదితర రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకా శాలు, అనుకూలతలను ఈ సందర్భ ంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, పెట్టుబడి ప్రోత్సాహకాలు, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాల్లో పూర్తి సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. జర్మనీ కంపెనీల అధు నాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రెసిష న్ ఇంజినీరింగ్, అడ్వాన్స్ మ్యాన్యు ఫ్యాక్చరింగ్ సామర్థ్యాలను తెలంగా ణలోని టాలెంట్ పూల్, ఇండస్ట్రీ ఎకోసిస్టమ్‌తో అనుసంధానం చేసేం దుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు జర్మనీ, యూరప్ మార్కెట్లకు సులభంగా చేరే లా ప్రత్యేక లాజిస్టిక్ కారిడార్ ఏర్పా టుకు చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7,8, 9 తేదీల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026'పై జర్మనీ



పారిశ్రామికవేత్తలకు అవగాహన క ల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో జీఐబీఏ ఛైర్మన్ సెల్వకుమార్ పెరియసామి, సీఈవో నిర్మల్ రామన్ కన్నయ్యన్, ఇన్నోవేషన్ హబ్ రైన్‌మె యిన్ సీఈవో స్టెఫాన్ విట్‌కిండ్ట్, ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు కేకే మహే శ్వరి, శ్రీనివాస్ గరిమెళ్ల, వినోద్ కు మార్ అగర్వాల్, లోకేష్ ఫతేపురియా తదితరులు పాల్గొన్నారు.



# కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర



## కొండలు తొలిచి నీటిని తీసుకొచ్చాం

**ఒంగోలు, ఆగస్టు 31 :** 'శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయల్దేరిన కృష్ణమ్మ.. చెన్నకేశవుడు కొలువై ఉన్న మార్కాపురం నేలకు హారతి ఇస్తోంది. కరువు నేలకు కృష్ణమ్మను తెచ్చాం. ఇదీ మా నిబద్ధత' అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తరాలుగా నష్టపోయిన ఈ ప్రాంతాన్ని ఆదుకునే అవకాశాన్ని భగవంతుడు తనకిచ్చాడని ఒకింత భావోద్వేగంతో అన్నారు. వెలిగొండ.. బంగారుకొండ అని.. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని చెప్పారు. కృష్ణమ్మ నీటినే కాక నల్లమల సాగర్ (వెలిగొండ రిజర్వాయర్)కు గోదా వరి జలాలను కూడా తెస్తామని ప్రకటించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా.. ప్రత్యేకించి ప్రస్తుత మార్కాపురం జిల్లాతోపాటు నెల్లూరు, కడప జిల్లాల పరిధిలో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను దోర్నాల మండలం గంటావానిపల్లి వద్ద ముఖ్యమంత్రి సోమవారం జాతికి అంకితం చేశారు. సొరంగ మార్గాల ద్వారా బిరబిరా వచ్చిన కృష్ణమ్మకు ఫీడర్ కాలువలో శాస్త్రోక్తంగా జలహారతి ఇచ్చారు. కాలువ నీటిలో దిగి పసుపు, కుంకుమ, చీర సమర్పించి.. పూలుజల్లి హారతి పట్టారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పైలాన్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగిం చారు. వెలిగొండకు మూడు దశాబ్దాల క్రితం తాను శంకుస్థాపన చేస్తే.. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం రూ.10,200 కోట్లకు చేరిందన్నారు. ఇప్పటి వరకు రూ.7,983 కోట్లు ఖర్చుకాగా.. అందులో 50 శాతం టీడీపీ ప్రభుత్వ కాలంలోనే చేశామన్నారు. నిర్మాణంలో అనేక ఆటంకాలు ఎదురయ్యాయని.. కొండలు అడ్డు వస్తే తొలుస్తూ.. సమస్యలు పరిష్కరించుకుంటూ ముం దుకు సాగామని చెప్పారు. 'చంద్రబాబు అనే నేను తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాక మార్కాపురం ప్రాంతానికి వస్తే వెలిగొండ గురించి కరువు బారిన పడిన ప్రజలు చెప్పారు. నీరు ఎక్కడి నుంచి తీసుకురాగలమని అడిగితే కృష్ణా నీటిని ఐదేళ్లకోసారి ఇచ్చినా కనీసం తాగడానికి అయినా ఉపకరిస్తాయన్నారు. ఇక్కడి పరిస్థితిని చూసి చలించిపోయి.. మూడు దశాబ్దాల క్రితం 1996 మార్చి 5న వెలిగొండకు నేనే శంకుస్థాపన చేశా. మళ్లీ 30 ఏళ్ల తర్వాత నేనే తొలి దశను ఆరంభించా' అని తెలిపారు.

# ఫుట్‌బాల్‌కు మెస్సీ వీడ్కోలు

ప్రపంచంలోని ఫుట్‌బాల్ అభిమానులకు షాకింగ్ న్యూస్. అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ వీడ్కోలు పలికాడు. తన ఆటతో కోట్లాది మందిని మంత్రముగ్ధులను చేసిన ఈ దిగ్గజం సోమవారం అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు అల్వి దా చెప్పేశాడు. ఇటీవలే తన తండ్రి మరణాం తరం మైదానంలోకి దిగిన ఈ ఫార్వర్డ్ ప్లేయ ర్ హఠాత్తుగా సంచలన నిర్ణయంతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ప్రపంచ సాకర్‌లో ఓ శకం ముగిసింది. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా తన ఆటతో అభిమానులను ఉర్రూతలూగిం చిన లియోనల్ మెస్సీ వీడ్కోలు పలికాడు. అర్జెంటీనా దిగ్గజ ఆటగాడిగా, వరల్డ్‌కప్ సా ధించిన కెప్టెన్‌గా అతడు తన సుదీర్ఘ కెరీర్‌ను ముగించాడు. నాలుగేళ్ల క్రితం ఖతార్‌లో తన కెప్టెన్సీలో అర్జెంటీనాను ఫిఫా వరల్డ్‌కప్ విజేతగా నిలిపిన మెస్సీ.. ఈసారి కూడా గట్టిగానే ప్రయత్నించాడు. కానీ, ఫైనల్లో స్పెయిన్ కప్‌ను ఎగరేసుకుపోయింది. తన రిటైర్మెంట్ వార్తను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించాడీ మెస్సీ. జులై 20న ఫిఫా ఫైనల్లో స్పెయిన్ చేతిలో ఓటమి అనంతరం వీడ్కోలుపై ఆలోచించిన మెస్సీ ఎట్టకేలకు సోమవారం తన నిర్ణయాన్ని ప్రకటించాడు. 'ఫిఫా వలర్డ్‌కప్ ఫైనల్ ముగిసిన ప్పటి నుంచి వీడ్కోలు గురించి ఆలోచిస్తున్నా. అర్జెంటీనా ఫుట్‌బాల్ నుంచి నేను రిటైరవుతున్నాని ప్రతి ఒక్కరికి తెలియ జేస్తున్నా. ఈ నిర్ణయం నన్నెంతగానో బాధి స్తోంది. అయినా సరే ఇదే సరైన సమయం అనిపించింది' అని మెస్సీ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ లో మూడు పేజీల లేఖను పోస్ట్ చేశాడీ వెటరన్. 'అర్జెంటీనా ఫుట్‌బాల్ కోసం నేను సర్వం ధారపోశాను. గత కొన్ని ఏళ్లు సాధి స్తున్న విజయాలకు ముందు నుంచీ నేను ఎం తో చేశా. అర్జెంటీనా అభిమానులుగా మీరు సంతోషపడేందుకు, గర్వపడేందుకు తెలుపు, నీలం రంగు జెర్సీకోసం నేను ఎంతో పోరా డాను. అయితే.. ఇప్పుడు మరింత సమయం లేదు. విభిన్నమైన అధ్యాయాలు ముగియను న్నాయి. ఈ విషయం నన్ను చాలా బాధిస్తోం ది. జాతీయ జట్టుకు ఆడడాన్ని నేను ఎంతో ఇష్టపడ్డాను. ఎల్లప్పుడూ ఇష్టపడతాను కూడా. ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లు నా స్థానం లో రాబోతున్నారు'అని పేర్కొన్న మెస్సీ.. ఇకపై క్లబ్స్ తరఫున మైదానంలో ఫ్యాన్స్‌ను అలరించ నున్నాడు. ప్రస్తుతానికి ఇంటర్ మియామికి ఆడుతున్న మెస్సీ తనను ఎంతో ప్రేమించి, మద్దతుగా నిలిచిన అర్జెంటీనా అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో మూడు పేజీల లేఖ.. తండ్రి కోసం వీడ్కోలు వాయిదా

అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ వీడ్కోలు పలికాడు. దాదాపు రెండు దశాబ్దాలుగా సాకర్‌లో అద్భుతాలు చేసిన ఈ లెజెండరీ ఆటగాడు.. సోమవారం అల్విదా చెప్పేశాడు. ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్లో ఓటమి తర్వాత రిటైర్మెంట్‌పై ఆలోచించిన మెస్సీ.. తండ్రి జార్జ్ మెస్సీ కోసం తన నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నాడట. ఈ విష యాన్ని వీడ్కోలు అనంతరం స్వయంగా వెల్లడించాడీ వెటరన్. ప్రపంచంలోని ఫుట్‌బాల్ అభిమానులను షాక్‌కు గురి చేస్తూ రిటైర్మెంట్ ప్రకటించాడు లియోనల్ మెస్సీ. ఇన్‌స్టాగ్రా మ్‌లో మూడు పేజీల లేఖలు పోస్ట్ చేసి.. తాను అర్జెంటీనా ఫుట్‌బాల్ నుంచి వైదొలు గుతున్నట్టు వెల్లడించాడీ దిగ్గజం. నిజానికి జులై 19న ఫిఫా ఫైనల్లో స్పెయిన్ చేతిలో ఓటమి అనంతరం తాను వీడ్కోలు లేఖ రాసి పెట్టుకున్నానని, అయితే.. తండ్రి ఆరోగ్యం బాగో లేనందున నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నానని చెప్పాడు మెస్సీ. 'రిటైర్మెంట్ లేఖను జూలై 21వ తేదీన.. ఫైనల్ తర్వాత రెండు రోజులకు రాశాను.



మానాన్న హఠాన్మ రణంతో నేను రిటైర్మెంట్‌కు పలకడానికి సమయం వచ్చినందనుకున్నా' అని మెస్సీ తెలిపాడు. గత కొన్ని ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడిన జార్జ్ మెస్సీ ఆగస్టు 8వ తేదీన మరణించాడు. తండ్రి మరణానంతరం ఇంటర్ మియామి తరఫున బరిలోకి దిగిన మెస్సీ.. ఒకే మ్యాచ్‌లో నాలుగు గోల్స్‌తో మెరిశాడు. అయితే.. అర్జెంటీనా ఫుట్‌బాల్‌కు రిటైర్మెంట్ పలకాల్సిన టైమ్ వచ్చిందనుకున్న అతడు.. తాను రాసుకున్న లేఖలను సోమవారం ఇన్‌స్టాలో పంచుకున్నాడు. 2006లో అర్జెంటీనా జాతీయ జట్టుకు ఎంపికైన మెస్సీ.. ఈ ఇరవై ఏళ్లలో 207 మ్యాచుల్లో 125 గోల్స్ సాధించాడు. 'అర్జెంటీనా ఫుట్‌బాల్ కోసం నేను సర్వం ధారపోశాను. గత కొన్ని ఏళ్లు సాధిస్తున్న విజయాలకు ముందు నుంచీ నేను ఎంతో చేశా. అర్జెంటీనా అభిమానులుగా మీరు సంతోషపడేందుకు, గర్వపడేందుకు తెలుపు, నీలం రంగు జెర్సీకోసం నేను ఎంతో పోరాడాను. అయితే.. ఇప్పుడు మరింత సమయం లేదు. విభిన్నమైన అధ్యాయాలు ముగియనున్నాయి. ఈ విషయం నన్ను చాలా బాధిస్తోంది. జాతీయ జట్టుకు ఆడడాన్ని నేను ఎంతో ఇష్టపడ్డాను. ఎల్లప్పుడూ ఇష్టపడతాను కూడా. ప్రతిభావం తులైన యువ ఆటగాళ్లు నా స్థానంలో రాబోతున్నారు'అని పేర్కొన్న మెస్సీ.. ఇకపై క్లబ్స్ తరఫున మైదానంలో ఫ్యాన్స్‌ను అలరిం చనున్నాడు. ప్రస్తుతానికి ఇంటర్ మియామికి ఆడుతున్న మెస్సీ తనను ఎంతో ప్రేమించి, మద్దతుగా నిలిచిన అర్జెంటీనా అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు.

# అధికారిక ఫ్లెక్సీలో కొండా సురేఖ ఫొటో ఔట్



**కేసముద్రం, ఆగస్టు 31 :** రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో అభివృద్ధి పనులకు సంబంధించి నిర్వహించిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అధికారులు మంత్రి కొండా సురేఖ ఫొటోను పెట్టలేదు. శిలాఫలకంపై ఆమె పేరును కూడా రాయలేదు. ఈ అంశం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోమవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క.. కేసముద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారం భించడంతోపాటు మునిసిపాలిటీ భవన నిర్మాణ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరం గ సభలో పాల్గొన్నారు. అయితే ఈ సభావేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, ప్రభుత్వ విప్, ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఫొటోలను కూడా ముద్రించారు. కానీ, ఉమ్మ డి జిల్లాకు చెందిన మంత్రి అయిన కొండా సురేఖ ఫొటోను మాత్రం పెట్టలేదు. పైగా, ఈ కార్యక్ర మానికి మంత్రి సురేఖ హాజరు కాకపోవడం గమనార్హం.

# కార్పొరేషన్లకు కొత్త లోగోలు




**హైదరాబాద్: ఆగస్టు31 :** ట్రై కార్పొరేషన్ల(జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ)కు సంబంధించిన కొత్త లోగోలను సోమవారం మూసారంబాగ్ బ్రిడ్జి ప్రారంభోత్సవ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి అధికారికంగా ఆవిష్కరించారు. పాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం ఇటీవల జీహెచ్ఎంసీ నుంచి రెండు కొత్త కార్పొరేష న్లను వేరు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ)లకు సంబంధించి అధికారిక సమాచార వ్యవస్థలు, కార్యక్రమాలు, ప్రజా అవగాహన కార్యక్రమాల్లో ఈ కొత్త లోగో కార్పొరేషన్‌కు గుర్తింపుగా ఉంటుంది. ఈ కొత్త గుర్తింపు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే కార్పొరేషన్ నిబద్ధతను ప్రతిభింబిస్తుందని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రతిపక్ష నేతగా పనిచేయని కేసీఆర్

# వెంటనే రాజీనామా చేయాలి

**పందికొక్కులా వేయి రోజుల ప్రభుత్వ సొమ్ము మెక్కి అసెంబ్లీకి రాడా?**

**బీఆర్ఎస్ కార్యకర్తల రక్తాన్ని ప్రైవేటు ఆసుపత్రులకు అమ్ముకున్న దుర్మార్గులు**

**పదేళ్లలో కేసీఆర్... వేయి రోజుల్లో నేను.. ఏం చేసామో అసెంబ్లీలో చర్చకు సిద్ధం**

**నేటి నుండి 6వ తారీకు వరకు కేసీఆర్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో నిరసనలు తెలపాలి**

**మూసారాంబాగ్ హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 31:** 1000 రోజుల ప్రభుత్వ సొమ్ము మెక్కి ప్రజల కోసం అసెంబ్లీలో గంట కూడా పనిచేయకుండా ఫామ్ హౌస్ కే పరిమితమైన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్ర మంతటా నిరసనలు తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మూసారాంబాగ్ హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభోత్స వం సందర్భంగా అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు.ఇందిరమ్మ ఇళ్లను ఆడ బిడ్డల పేరుతో ఇస్తున్నామని,అడిగిన వాళ్లందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం.. ఇప్పటివరకు 15 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం అని తెలిపారు. మూడు కోట్ల నలభై ఎనిమిది లక్షల మందికి ఆరు కిలోల సన్న బియ్యం ఇస్తున్నాం..మూడు కోట్ల నలభై ఎనిమిది లక్షల మందిలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఉన్నారు.. సన్నబియ్యం తింటూ విమర్శలు చేస్తున్నారు అని మండిపడ్డారు.



**కేసీఆర్ ఏనాడైనా ఆలోచించాడా..?**

7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం.. హైదరాబాద్‌లో పేదల కోసం లక్ష ఇందిరమ్మ ఇళ్లు కడుతున్నాం..ప్రజా పాలన అంటే ఇది కదా.. 1000 ఎకరాల్లో కేసీఆర్, 100 ఎకరాల్లో కేటీఆర్, జన్వాడలో 50 ఎకరాల్లో కవిత ఫామ్‌హౌస్ కట్టుకున్నారు కానీ పేదల ఆత్మగౌరవం అయిన రేషన్ కార్డు ఇవ్వాలని ఏనాడైనా ఆలోచించారా అని ప్రశ్నించారు.సీఎం రిలీఫ్ ఫండ్ కింద 3,500 కోట్లు ఖర్చు పెట్టాం.. త్వరలోనే ఎల్‌బీ నగర్ టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించుకోబోతున్నాం అని తెలిపారు. ఉస్మానియా ఆస్పత్రి వరదల్లో మునిగిపోతే 2,000 కోట్లు పెట్టి కొత్త ఆస్పత్రి కట్టాలని ఆలోచన ఎందుకు చేయలేదు.మా ప్రభుత్వం 2,000 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రిని నిర్మిస్తోంది అని వివరించారు.అల్వాల్ టిమ్స్ ఆస్పత్రికి మాజీ సీఎం అంజయ్య పేరు పెడతాం.ఎల్‌బీ నగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ పేరు పె డతాం..వరంగల్ ఆస్పత్రికి ప్రొఫెసర్ జయ శంకర్ పేరు పెడతాం..మీ పేర్లు పెట్టాలి, పోతే మీ విగ్రహాలు పెట్టాలన్నదే మీ ఆలోచన అని ఎద్దేవా చేశారు.సెక్రటేరియట్ ముందు రాజీవ్ విగ్రహం తీస్తామంటున్నారు.దమ్ముంటే ముట్టుకోండి చూస్తాం అని సవాల్ విసిరారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలన్న ఆలోచన కూడా రాలేదు.. సెక్రటేరియట్ ముందు మేం పెట్టాం..మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని నెక్లెస్ రోడ్డులో పెట్టాం..ఇది మా పరిపాలన వైఫల్యమా అని నిలదీశారు. శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను అనాథలా రోడ్డు మీద పడేస్తే మహిళా కమిషన్ సభ్యురాలిగా చేశాను..వీరనారి చాకలి ఐలమ్మ పేరు మహిళా యూనివర్సిటీకి పెట్టాను..చాకలి ఐలమ్మ మనవరాలిని మహిళా కమిషన్ సభ్యురాలిని చేశాను..నాకు, మీకు పోలికనా అని ధ్వజమెత్తారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే కొడుకు, అల్లుడిని మంత్రిని చేశారు..నేను పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిని మంత్రులు చేశాను.. వి.హనుమంతరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించాను.. అనిల్ యాదవ్‌ను ఎంపీని చేశాను.. కానీ నువ్వు ఎర్రబెల్లి దయాకర్‌ను మంత్రిని చేస్తే.. నేను అడ్లూరి లక్ష్మణ్‌ను మంత్రి చేశాను అన్నారు.1000 రోజుల్లో కోటి ఇరవై నాలుగు లక్షల నలభై వేల జీతం కేసీఆర్ తీసుకున్నాడు..ప్రభుత్వ ఉద్యోగి ఏడాది పాటు విధులకు రాకపోతే డిస్మిస్ చేస్తారు.. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి..?ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ భద్రత, వసతుల కోసం 21 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసింది..1000 రోజుల్లో పేదలు, ఆడబిడ్డలు, విద్యార్థులు, రైతులు, దళితులు, ఆదివాసీల కోసం ఒక్క రోజైనా పనిచేశావా..?మనమడు ఆస్పత్రికి వెళ్తే, బంధువులు ఎవరైనా చనిపోతే తప్ప బయటకు రాలేదు అని ఆగ్రహించారు.1000 రోజుల్లో నేను సీఎంగా ఒక్క గంటైనా సెలవు తీసుకోలేదు.. 1000 రోజుల్లో ఒక్కరోజైనా పనిచేశావా.. నీకు, నాకు పోలికనా..?నందికి, పందికి ఉన్న తేడా ఉంది అని హేళన చేశారు.తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం పెట్టి కార్యకర్తల రక్తాన్ని ప్రైవేట్ ఆస్పత్రులకు అమ్ముకున్న దుర్మార్గులు బీఆర్ఎస్ నాయకులు అని ధ్వజమెత్తారు.22 కోట్ల 4 లక్షల 40 వేల జీతం తీసుకున్న ప్రతిపక్ష నాయకుడు వెంటనే రాజీనామా చేయాలని 6న ఇందిరా పార్క్‌లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి అని అన్నారు.

**దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలి**

7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో వాళ్ల ఎదురుగానే అన్ని విషయాలు చెప్తా.. తెలంగాణకు న్యాయం చేయాలని అనుకుంటే, నమ్మకం ఉంటే అసెంబ్లీకి కేసీఆర్ రావాలి అని,పదేళ్లలో కేసీఆర్ ఏం చేశాడో, 1000 రోజుల్లో నేను ఏం చేశానో అసెంబ్లీలో చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,అంబర్ పేట



ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ,జూబ్లీహిల్స్ ఎంఎల్ఏ నవీన్ యాదవ్ ,ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగా రెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ,ప్రభుత్వ ఉన్నతాధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో వై.రాజేందర్ రెడ్డికి పీహెచ్‌డీ

**పటాన్చెరు, ఆగస్ట్ 31(వాస్తవం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వై. రాజేందర్ రెడ్డి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'లక్షిత ఆంకాలజీ ఔషధాలైన ఇబ్రూటినిబ్, బుసుల్ఫాన్, లాపటినిబ్, రుక్సోలిటినిబ్‌లలో మలినాల ప్రొఫైలింగ్, నిర్మాణ వివరణ కోసం అధునాతన విశ్లేషణాత్మక పద్ధతుల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ రాజేందర్ రెడ్డి పరిశోధన, ఇబ్రూటినిబ్, బుసల్ఫాన్, లపాటినిబ్, రుక్సోలిటినిబ్ అనే నాలుగు ముఖ్యమైన ఆంకాలజీ ఔషధాలపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. వాటి స్థిరత్వాన్ని అంచనా వేయడానికి, విచ్ఛిన్న ఉత్పత్తులను, ప్రక్రియ–సంబంధిత మలినాలను గుర్తించడానికి, ఇంకా వాటి నిర్మాణాలను విశ్లేషించడానికి అధునాతన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు.ఎల్ సి – ఎం ఎస్ , హెచ్ ఆర్ ఎం ఎస్ ,ఎన్ ఎం ఆర్ , ప్రిపరేటివ్ క్రోమాటోగ్రఫీలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ అధ్యయనం మలినాలు ఏర్పడటానికి గల సంభావ్య యంత్రాంగాలను కూడా స్థాపించిందన్నారు. ఇది ఔషధ భద్రత, నాణ్యత, నియంత్రణలను మెరుగుపరచడానికి దోహదపడినట్టు వివరించారు.ఈ పరిశోధన, విశ్లేషణాత్మక ఖచ్చితత్వానికి ఎటువంటి రాజీ పడకుండా, నమూనా పూర్వ–శుద్ధీకరణ, సంక్లిష్ట సంగ్రహణ ప్రక్రియలను తగ్గించడం ద్వారా, సరళమైన, తక్కువ ఖర్చు, పర్యావరణ స్పృహతో కూడిన విశ్లేషణాత్మక విధానాన్ని మరింత వెల్లడించిందన్నారు.డాక్టర్ రాజేందర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు,



అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించడమే గాక, ఔషధ రసాయన శాస్త్ర పరిశోధనకు ఆయన చేసిన విలువైన కృషిని ప్రశంసినట్టు వివరించారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ సురేంద్ర బాబును కూడా అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెస్సి సంచలన నిర్ణయం.. ఫుట్‌బాల్‌కు గుడ్‌బై

అర్జెంటీనా స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సి సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. నేటితరం ఫుట్‌బాల్ దిగ్గజంగా పేరొందిన మెస్సి ఇవాళ(సోమవారం) తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. మెస్సి తన అంతర్జాతీయ ఫుట్‌బాల్ కెరీర్‌లో 207 మ్యాచ్‌లాడి 125 గోల్స్ సాధించాడు. ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ ఆల్ టైమ్ గోల్ స్కోరర్స్ జాబితాలో మెస్సి రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇటీవలే జరిగిన ఫిఫా ప్రపంచకప్ 2026లో అర్జెంటీనా రన్నరప్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. స్పెయిన్ చేతిలో 1–0 తేడాతో మెస్సి సారథ్యంలోని అర్జెంటీనా ఓడింది. గతంలో అర్జెంటీనాకు 2022 ఫిఫా ప్రపంచ కప్, 2021, 2024 రెండు కోపా అమెరికా టైటిళ్లను మెస్సి అందించాడు.ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్‌లో ఓడిన నాటి నుంచే మెస్సీ అంతర్జాతీయ రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వ్యక్తమయ్యాయి. అయితే మెస్సి మాత్రం వచ్చే ఫిఫా వరల్డ్‌కప్ వరకు ఆడకపోయినప్పటికీ, కొంతకాలం పాటు జట్టు తరఫున ఆడాలని తొలుత భావించాడు. కానీ తన రిటైర్మెంట్‌కు ఇదే సరైన సమయమని భావించిన మెస్సీ సోమవారం అకస్మాత్తుగా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు.'ఈ నిర్ణయం.. నా ఆత్మను తీవ్రంగా గాయపరుస్తోంది. కానీ, ఆటకు సెలవు ఇచ్చే సమయం ఆసన్నమైందని నేను గ్రహించాను. జాతీయ జట్టులో తనకు ఇక ఇవ్వడానికి ఏమీ మిగలలేదు. యువ ఆటగాళ్లు జాతీయ జట్టులోకి రావడానికి ఇదే సరైన సమయం. 20 ఏళ్లుగా అందించిన ప్రేమ, అభిమానానికి అర్జెంటీనా ప్రజలకు కృతజ్ఞతలు' అని మెస్సి ఇన్‌స్టాగ్రామ్‌లో రాస్తుకొచ్చారు.నేను ఈ స్థాయిలో ఉంటడానికి సాయపడిన కుటుంబం, కోచ్‌లు, సహచరులు, జట్టు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు. జాతీయ జట్టుతో గడిపిన అనుభవాలు జీవితాంతం గుర్తుండిపోతాయి. సహచరులతో కలిసి అభిమానులకు ఎన్నో మధురమైన క్షణాలు అందించగలిగినందుకు గర్వంగా ఉంది. నన్ను అర్జెంటీనియన్‌గా పుట్టించినందుకు దేవుడికి కృతజ్ఞతలు. ఇకపై జాతీయ జట్టును బయట నుంచి అభిమానించే సాధారణ అభిమానిగా ఉంటాను' అని మెస్సి తన ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ నెల 8న మెస్సి తండ్రి జార్జ్ మృతి చెందిన సంగతి తెసిందే.



**క్షుద్ర పూజలు, మంత్రాలు, చేతబడుల పేరుతో మోసాలు**

# ఇద్దరు నిందితుల అరెస్ట్



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** క్షుద్ర పూజలు, మంత్రాలు, చేతబడులు పేరుతో అమాయకులను లక్ష్యం చేసుకొని మోసాల గురి చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. కరీం నగర్‌కు చెందిన తురుపాటి శ్యాం కుమార్ (57) తూముకుంట హైదరాబాద్ లో భద్ర కాలి పూజ స్టోర్ నడుపుతూ జీవిస్తున్నాడు. తన వద్దకు చాలా మంది ప్రజలు పూజా సామాగ్రి కొరకు వస్తుంటారు. కాగా తనకు పరిచయమై అగ్రహారం గ్రామం వేముల వాడకు చెందిన పత్తెం లక్ష్మిరాజం అనునతడు తన వద్దకు పూజా సామాగ్రి కొరకు వస్తుండేవాడు. వారిద్దరూ కలసినప్పుడు లక్ష్మిరాజం అగ్రహారం, చుట్టూ ప్రక్కల గ్రామా లలో క్షుద్ర పూజలు చేస్తానని, తన యొక్క పూజలను, మూఢ నమ్మకాలను నమ్మే అమా యక ప్రజలు, పూజల కొరకు తన వద్దకు వస్తారని, మంత్రాలు, తంత్రాలు, దిష్టి తీసి వేయుట, చేతబడుల పేరుతో పసుపు, కుంకుమ, వివిధ రకాలయిన పూజా సామాగ్రితో వారిని నమ్మించే విధంగా పూజలు చేయుచూ, వారి వద్ద నుండి డబ్బులు తీసుకుంటానని, తెలిసినవారు ఎవరయినా పూజలు కావాలని వస్తే, తాను చాలా పెద్ద పూజారిని అని, వివిధ సమస్యల గురించి, దీర్ఘ కాలిక వ్యా దుల నయం గురించి క్షుద్ర పూజ లు చేస్తానని వారిని నమ్మించి, తన వద్దకు పంపిస్తే, పూజల పేరుతో వారి వద్ద నుండి పెద్ద మొత్తం లో డబ్బులు వసూలు చేయవచ్చునని, తరువాతా ఇద్దరం సమానంగా పంచుకుందాం అని శ్యాం కుమార్ తో చెప్పగా, శ్యాం కుమార్ కూడా సరే అని ఒప్పు కున్నాడు. కాగా ఈ సంవత్సరంలోని జనవరి నెలలో శ్యాం కుమార్ కు పరిచయస్తు రాలయిన ఉప్పల్, హైదరాబాద్ కు చెందిన బండారి లత అనునామే పూజా సామాగ్రి కొరకు శ్యాం కుమార్ యొక్క షాపు వద్దకు వచ్చి శ్యాం కుమార్‌తో మాట్లాడుతూ, తాను గత కొంత కాలంగా తీవ్ర మయిన అనారోగ్యంతో బాధ పడుతున్నానని, ఎన్ని ఆసుప త్రులల్లో చూపించుకున్నా కూడా నయం కావడం లేదని, శ్యాం కుమార్‌తో చెప్పగా. ఆమెకు దేవుళ్ళు, పూజలపయిన చాలా నమ్మకం ఉండడంతో, క్షుద్ర పూజలతో ఆమె అనారోగ్యాన్ని నయం చేస్తానని నమ్మించి ఆమె వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయవచ్చునని బావించి, శ్యాంకుమార్ ఆమెతో మాట్లాడుతూ, క్షుద్ర పూజల ద్వారా తన యొక్క దీర్ఘ కాలిక వ్యాదులు పూర్తిగా నయం అవుతాయని, జీవితాంతం ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా తన పేరు పైన పూజలు చేపిస్తానని, శ్యాం కుమార్‌కు క్షుద్ర పూజలు, మంత్రాలు చేసే అగ్రహా రం గ్రామం, వేములవాడకు చెందిన పత్తెం లక్ష్మిరాజం అనునతడు చాలా పరిచయం అని, అతడు చాలా మందికి నయం చేసాడని ఆమెను నమ్మించే విదంగా మాట్లాడగా, ఆమె శ్యాం కుమార్ యొక్క మాటలను నమ్మి లక్ష్మిరాజం వద్దకు వెళ్లి కలుద్దాం అని చెప్పగా, శ్యాం కుమార్ ఆమెను ఫిబ్రవరి నెలలో సిరిసిల్ల పట్టణంలోని పాత బస్సు స్టాప్ వద్దకు తీసుకు వచ్చి లక్ష్మిరా జంకు కల్పించగా, వారు వేసుకున్న పథకం ప్రకారం లక్ష్మిరాజం ఆమెను తన యొక్క మాటలతో నమ్మించి, తన అనారో గ్యాన్ని నయం చేస్తామని చెప్పి, పూజల కొరకు డబ్బులు ఖర్చు అవుతాయని పూజా సామాగ్రి కొరకు 10 లక్షల రూపాయల నగదును లక్ష్మిరాజంకు ఇచ్చినది. తరువాత ఆమెను పూజల పేరుతో వివిధ స్తలాలలో తిప్పుతూ, ఇంకా పూజల కొరకు డబ్బులు ఆమె యాదగిరి గుట్ట వద్ద 21 లక్షల రూపాయల నగదును, కాశీలో 13 లక్షల రూపాయల నగదుని లక్ష్మిరాజంకు ఇచ్చినది, తరువాత శ్యాం కుమార్ ఇచ్చిన ఎస్ బి ఐ బ్యాంకు అకౌంటు 41666383218కు, ఇతర బ్యాంకు అకౌంటలకు విడతల వారీగా రూ.62 లక్షల రూపాయల వరకు పంపారు. బాధితురాలి ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ తరలించినట్లుగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Editor : MANASANI KRISHNA REDDY